నేరుగా విత్తితేనే ప్రయోజనం

- వరి నాటే విధానంపై అవగాహన పెంచుకోవాలి
- రైతులకు ఎంతో మేలు
- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్


భాస్కర్, జిల్లా వ్యవసాయాధికారి

సిరిసిల్ల: దమ్ముచేసిన పొలంలో వరిని నేరుగా విత్తే పద్ధతితో రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. జిల్లాలో నేరుగా విత్తే విధానంపై ఆయన గురువారం వివరించారు. జిల్లాలో రైతులు నారుమడి ద్వారా నారు తీసి నాటు వేసే విధానానికి స్వస్తి చెప్పి నేరుగా పొలంలో విత్తుకునే విధానంతో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల సాగు ఖర్చు బాగా పెరిగిందని, కూలీలకు దొరకడం కష్టంగా మారిందని చెప్పారు. రైతులు వర్షాభావ పరిస్థితులతో సకాలంలో వరినాట్లు వేయలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో సకాలంలో నీరందక ముదురునారు వేయడం లేదా, నాట్లు సకాలంలో వేయక దిగుబడులు తగ్గడం వంటి గమనిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సాగుఖర్చు తగ్గించుకోవడంతో పాటు కూలీల సమస్య లేకుండా వరిని నేరుగా విత్తే పద్ధతిని ఆచరణలోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.

ప్రయోజనాలివీ..

- ✦ ఎకరానికి 15–20 కిలోల విత్తనం ఆదా అవుతుంది.
- ✦ పంట 7,10 రోజుల ముందుగా కోతకు వస్తుంది.
- ✦ నారు పెంపకం, నాట్లు వేసే పని ఉండదు సాగు ఖర్చు ఎకరానికి రూ.2500 నుంచి రూ.3000 వరకు తగ్గుతుంది.
- ✦ దిగుబడి 10–15 శాతం వరకు పెరుగుతుంది.
- ✦ తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చు.
- ✦ కూలీల కొరతను అధిగమించవచ్చు.
- ✦ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పంటకాలం కోల్పోకుండా నీరు అందుబాటులో ఉన్నప్పుడే వరి సాగు చేసుకునే అవకాశముంది.
- ✦ ఈ పద్ధతికి వానాకాలం కంటే వేసవిలో అనుకూలంగా ఉంటుంది.

నేరుగా విత్తే పద్ధతిలో మెలకువలు


వరిని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు (ఫైల్)


వెంకటాపూర్ శివారులో వరి విత్తుతున్న రైతు

చౌడు, క్షారము, ఆమ్లము నేలలు తప్ప సాధారణంగా వరిని సాగుచేసే అన్నినేలలు అనుకూలం. ముంపుకు గురయ్యే భూములుసాగుకు అనుకూలం కాదు.

విత్తన మోతాదు

రకాన్ని బట్టి ఎకరాకు 10–15 కిలోలు అవసరమవుతాయి. కాండం గట్టిగా ఉండి పడిపోని రకాలు అనుకూలం. ఆయా ప్రాంతానికి అనువైన, రైతుకు ఏ రకమైనా ఈ పద్ధతిలో సాగు చేసుకోవచ్చు.

విత్తనాన్ని మండె కట్టడం

విత్తనాలను నానబెట్టి, గోనె సంచిలో 24 గంటల పాటు ఉంచాలి. రబీ పంటకాలంలో ఉష్ణోగ్రత తక్కువ ఉంటుంది. కాబట్టి 36 గంటల మండె కట్టాలి.

చదును చేయాలి

పొలాన్ని వీలైనంత బాగా చదును చేసుకోవాలి. పెద్దగా ఉన్న పొలాలను చిన్న మడులుగా తయారుచేస్తే చదును చేయడం, నీరు పెట్టడం, విత్తనం చల్లేందుకు అనుకూలంగా ఉంటుంది. మొలక వచ్చిన విత్తనాలను వెదజల్లి గాని, డ్రమ్ సీడర్‌లో కానీ విత్తుకోవాలి.

ఎకరాకు ఇద్దరు కూలీలు

ఈ పద్ధతిలో ఒక ఎకరా విత్తేందుకు కేవలం ఇద్దరు కూలీలు సరిపోతారు. డ్రమ్ సీడర్ లాగడానికి ఒకరు, గింజలు నింపడం, తాడు మార్చేందుకు మరొకరు అవసరమవుతారు. ఎకరా విత్తడానికి రెండుగంటలు సరిపోతుంది. రోజులో మూడెకరాల వరకు విత్తుకోవచ్చు.

భాస్వరం లేదా పొటాష్..

దమ్ములో నత్రజని ఎరువులు వేయకుండా కేవలం భాస్వరం ఎరువు (మొత్తం మోతాదు) లేదా పొటాష్ (సిఫారసు చేసిన మోతాదులో సగం) మాత్రమే వేయాలి. దమ్ములో, విత్తేటప్పుడు నత్రజని వేస్తే కలుపు ఎక్కువగా వస్తుంది. కాబట్టి నత్రజనినిచ్చే ఎరువులు వేయకూడదు.

నీరు నిల్వ ఉండకుండా..

విత్తనం వేసినప్పటి నుంచి పొట్ట దశ వరకు పొలంలో నీరు నిల్వ ఉండకుండా కేవలం బురదగా మాత్రమే ఉంచాలి. ఎక్కువైన నీరు బయటకు వెళ్లేందుకు కాలువలు ఏర్పాటు చేయాలి. పైరు పొట్ట దశ నుంచి పంటకోసే 10 రోజుల ముందు వరకు 2 సెం.మీ. నీరు నిల్వ ఉండేలా చూసుకోవాలి.

పురుగులు, తెగుళ్ల నివారణకు

సాధారణ వరిసాగుతో పోల్చుకుంటే ఈ పద్ధతిలో పురుగులు, తెగుళ్లు తక్కువగా ఉంటాయి. మొక్కలకు గాలి, వెలుతురు బాగా ప్రసరించడం వల్ల ఆరోగ్యంగా పెరుగుతాయి. చీడపీడల నివారణకు సాధారణ వరిసాగుకు మాదిరిగా సస్యరక్షణ చేపట్టాలి.

పంట కోత

సాధారణ పద్ధతితో పోలిస్తే ఈ పద్ధతిలో సాగుచేస్తే ఏ రకమైనా వారం పదిరోజుల ముందే కోతకు వస్తుంది. 10 నుంచి 15శాతం అధిక దిగుబడి వస్తుంది. రైతుకు సాధారణ దిగుబడి వచ్చినా రైతులకు నారుమండి పెంచడం, నాటువేసే పనులపై ఖర్చు తగ్గుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుకు ముందుకురావాలి

బోయినపల్లి: ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పిస్తుందని ఎంవోఏ ప్రణీత పేర్కొన్నారు. గురువారం మండలంలోని మల్లాపూర్‌లో ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధి నిషాంత్‌తో కలిసి పంటసాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది నుంచి ఇప్పటివరకు మండలంలో 247 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. 2025 సంవత్సరంలో 165 ఎకరాల్లో పంట దిగుబడి అవుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్ ప్రతులు, ఫొటోలు అందించి డీడీ తీయాలని తెలిపారు. ఎకరాకు 50 మొక్కలు ఉంటాయన్నారు. మొక్క రూ.193 కాగా ఇందులో రూ. 20 రైతు చెల్లిస్తే మిగతా డబ్బులు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. నాలుగేళ్ల వరకు రాయితీ ఇస్తారన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకురావాలని ఎంఏఓ రైతులకు సూచించారు.


మల్లాపూర్‌లో ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న ఎంఏఓ



సామూహిక కుంకుమ పూజలు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా గురువారం సామూహిక కుంకుమపూజలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు ఆలయానికి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం


రమాజ కనమ్

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన షేక్ రమాజ కనమ్ (42) అనే వివాహిత అదృశ్యమైంది. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన షేక్ అఫ్రోజ్ బతుకుదెరువు కోసం ఎల్లారెడ్డిపేటలో వెల్డింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య షేక్ రమాజ కనమ్‌తో కలిసి అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. అఫ్రోజ్ ఈనెల 13న వెల్డింగ్ షాపుకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. రమాజ కనమ్ ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల గాలించా డు. అయినా ఫలితం లేకపోవడంతో గురువా రం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు న మోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మహిళలు కాంగ్రెస్‌ను విశ్వసిస్తున్నారు



సిరిసిల్లటౌన్: మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంపూర్ణంగా విశ్వసిస్తున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత పేర్కొన్నారు. సిరిసిల్లలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సర్కారు మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, నెలకు రూ.2,500 ఆర్థిక చేయూత పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కోడం అరుణ, కార్యదర్శి ఎదురుగట్ల వనితలను నియమించారు. పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చంద్రకళ, మడపు శ్రీదేవి, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు

సిరిసిల్లక్రైం: సర్దాపూర్‌లోని 17వ బెటాలియన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కమాండెంట్ శ్రీనివాస్‌రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఫార్మసిస్టు(2), బార్బర్(2), దోబీ(3), ఆఫీస్ సబార్డినేట్(2), పారిశుధ్య కార్మికులు(3), స్వీపర్(5), హెల్త్ అసిస్టెంట్(2) ఉద్యోగాలకు అవకాశాలు ఉన్నట్లు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు జనవరి 31లోపు దరఖాస్తులను బెటాలియన్‌లో అందించాలని తెలిపారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

వీర్నపల్లి : మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల విద్యార్థులు గురువారం పోలీస్‌స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ..చట్టాలు, ఎఫ్ఐఆర్, బెయిల్‌పై పో లీసుల అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ టీచర్ నరేశ్, టీచర్స్ స్వప్న, రజిత, ప్రతాప్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సీతక్కను సన్మానిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న చక్రధర్‌రెడ్డి

మంత్రులకు సన్మానం

వేములవాడ/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్: రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనిస్‌వాస్‌రెడ్డిలను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం కలిశారు. శాలువాలతో సన్మానించి రాజన్న ప్రసాదం అందించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మాజీ మావోయిస్టు, ఉత్తర తెలంగాణ కార్యదర్శి షమీర్‌పాషా ఉరఫ్ హరిభూషణ్, మాజీ నక్సలైట్ నందు, మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు.


భట్టి విక్రమార్కను కలిసిన హరిభూషణ్

32 మందికి కు.ని ఆపరేషన్లు

వేములవాడరూరల్: వేములవాడరూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్యశ్రీ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 32 మంది రాగా వారికి ఆపరేషన్లు చేశారు. ఆరోగ్యరీత్యా తీసుకోవాల్సిన సూచనలు చేశారు. వైద్యులు రవీందర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

ముస్తాబాద్: ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గణేశ్ కోరారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి 18 ఏళ్లుగా నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. రానున్న పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఆర్ఐ శ్యామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ విచారణ


విచారణ చేస్తున్న డీఎస్పీ

చందుర్తి(వేములవాడ): మండలంలోని మల్యాల గ్రామంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గురువారం విచారణ చేపట్టారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రొండి బాలవ్వ అదే గ్రామానికి చెందిన పులివికాస్, పల్లికొండ లక్ష్మీ, మంజుల తమ వ్యవసాయ భూమిని అక్రమంగా దున్నుతున్నారని ఈనెల 9న వారిని నిలదీసింది. దీంతో వారు తనను కులంపేరుతో దూషించారని బాలవ్వ పోలీసులకు ఫిర్యాదు చేయగా అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గ్రామంలోని వ్యవసాయ పొలం వద్దకు విచారణ చేపట్టారు.

పుస్తెమెట్టెలు అందజేత


పుస్తెమెట్టెలు అందిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన అన్నవేణి సత్తవ్వ–భిక్షపతి దంపతుల కూతురు భవాని వివాహానికి సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి గురువారం పుస్తెమెట్టెలు అందజేశారు. ఇప్పటివరకు 1012 మంది నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మెట్టెలు అందించినట్లు వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు మల్లారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, పద్మారెడ్డి, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాసంస్థల్లో భాగమైన జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాలికల సాధికారత క్లబ్ ఏర్పాటైంది. బాలికల హక్కులు, బాధ్యతల గురించి ఉపాధ్యాయులు బాలికలకు అవగాహన కల్పించారు. వారి హక్కులకు భంగం వాటిల్లితే క్లబ్ సభ్యుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. 100, 1098, 181కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కమిటీలో విద్యాకమిటీ, పాఠశాల సిబ్బంది, పోలీస్‌శాఖ, న్యాయశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఉంటారన్నారు. క్లబ్ నిర్వహణను రిసోర్స్ పర్సన్ శ్వేతకుమారి పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి, శ్రీనివాస్, ఏఎస్సై ప్రభాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి చేరుకోవాలి


మాట్లాడుతున్న షీటీమ్ కో ఆర్డినేటర్ త్రివేణి

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ కోఆర్డినేటర్ త్రివేణి మాట్లాడుతూ బాలికలు జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. బాలికా సాధికారిక క్లబ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమస్యలుంటే 8712656425 నంబర్ ద్వారా సంప్రదించి పరిష్కరించు కోవాలన్నారు. షీటీమ్ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, హెచ్‌ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బోయినపల్లి(చొప్పదండి): అనారోగ్యంతో ఓ యువకుడు మృతిచెందగా సోషల్ మీడియా ద్వారా జమచేసిన రూ.26వేలు అందించి ఔదార్యం చాటుకున్నారు. బోయినపల్లి గ్రామానికి చెందిన సావనపెల్లి (మంగలి) నారాయణ పెద్ద కుమారుడు రమేశ్ రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామానికి చెందిన యువకులు గంగిపెల్లి రాజశేఖర్, బిల్ల రాకేశ్, పలువురు రమేశ్ మృతితో ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబ దీనస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. స్పందించిన బోయినపల్లి యువమిత్ర యూత్ రూ.3వేలతో పాటు పలువురు గ్రామస్తులు, ఇతరులు కలిపి రూ.26 వేల వరకు జమచేశారు. గురువారం రూ.26వేలతోపాటు బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఇక్కడ గంగిపెల్లి మొండయ్య, శ్యామ్, శ్రీకాంత్, తదితరులున్నారు.

ఆధునిక హంగులతో జీపీ భవనాలు


జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య

ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అధునిక హంగులతో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మండలంలోని రాచర్లగొల్లపల్లిలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని గురువారం ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో తండాలు, చిన్న గ్రామాలను జీపీలుగా ఏర్పాటు చేసి సొంత భవనాలను నిర్మించామన్నారు. అభివృద్ధిలో తండాల రూపురేఖలు మారిపోయాయన్నారు. అధికారంలో లేకున్నా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాశం సరోజన, నాయకులు కొండ రమేశ్ గౌడ్, జబ్బర్, దేవారెడ్డి, దేవయ్య, కృష్ణమూర్తి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో ముందుంటా


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడ: ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమని, తాను గెలిచినా ఓడినా ప్రజల కష్టసుఖాల్లో ముందుంటానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలని చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం తమపార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఎవరికి ఆపద వచ్చినా పార్టీ కార్యకర్తలు ముందుంటారన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్‌కు ఆయన అభినందనలు తెలిపారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కోనరావుపేట: మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాలకు చెందవిన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మొహియుద్దీన్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 15న జరిగే నాలుగు జిల్లాల స్థాయి పోటీలకు ధర్మారం పాఠశాలకు చెందిన బాలురు జె.ప్రశాంత్, ఆర్.శివసాయి, టి.గణేశ్, బాలికలు రుచిత, తేజస్విని, కావ్య ఎంపికయ్యారు. వీరంతా అండర్–14 విభాగంలో ఖోఖో పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం మురళీనాయక్, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ గున్నాల అరుణ, ఎస్ఎంసీ చైర్మన్ వంగ మాధవి, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, నాయకులు

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు తీపిరెడ్డి లక్ష్మారెడ్డి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహరావు గురువారం పరామర్శించారు. ఆయన మృతికి గల కారణగాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు పన్నాల లక్ష్మారెడ్డి , యాదగిరి సత్యనారాయణరావు, కొక్కులరాజు, జవ్వాజి మల్లయ్య, రవీందర్‌గౌడ్, రాఘవరెడ్డి తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తండ్రి పాపిరెడ్డి రెండు రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. రాచర్లబొప్పాపూర్‌లో మాజీ ఉపసర్పంచ్ మాదారపు సుధాకర్‌రెడ్డి తల్లి మల్లవ్వ మృతిచెందగా వారి కుటుంబాన్ని సైతం పరామర్శించారు. సింగారంలో మహబూబ్ కుటుంబాన్ని, ఎల్లారెడ్డిపేటలో బద్ది బాలవ్వ, జేరిపోతుల నరసవ్వల కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, బానోతు రాజునాయక్, కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వాసరవేని దేవయ్య, ఇమామ్, బీపేట రాజు పాల్గొన్నారు.

భయం వీడితేనే జయం

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు భయం వీడితేనే విజయం సాధిస్తారని బ్రహ్మకుమారి ఎం.ఉమామహేశ్వరి పేర్కొన్నారు. స్థానిక జూనియర్ కాలేజీలో గురువారం ఎన్ఎస్ఎస్, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రత, శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సందడి



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో గురువారం రాత్రి క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో భీమ్‌గల్ నుంచి వచ్చిన అపోస్టల్ షద్రిక్, పాస్టర్ జీవరత్నం క్రీస్తు సందేశాలను వినిపించారు.

గుంతలు పూడ్చారు


గుంతలు పూడ్చుతున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

తంగళ్లపల్లి(సిరిసిల్ల) : మండలకేంద్రంలోని మూలమలుపు వద్ద రోడ్డుపై గుంతలుపడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈనెల 5న 'ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు గురువారం రోడ్డుపై గుంతలను కంకర, మట్టితో పూడ్చారు.

గోశాలకు రాజన్న కోడెలు

వేములవాడఅర్బన్: రాజన్న గోశాలలోని కోడెలను జనగామ, మహబూబాద్ జిల్లాలోని రెండు గోశాలలకు 20 చొప్పున అందించారు. అధికారులు శ్రీనివాస్, నరసింహమూర్తి, శ్యామ్, శంకర్ ఉన్నారు.